

మహాముత్తారం : బీఆర్ఎస్‌లో చేరిన వారితో మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ



కాటారం : బాపురెడ్డిని బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న జడ్పీ చైర్మన్ పుట్ట మధు

# బీఆర్ఎస్ లో దళితులకు ప్రాధాన్యం

- **బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్**
- **గులాబీ పార్టీలో పెద్ద సంఖ్యలో చేరికలు**



మల్హర్ : కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న పుట్ట మధు

రామగిరి, నవంబర్ 5 : బీఆర్ఎస్‌లో దళితులకు ప్రాధన్యమిచ్చి పదవులు కల్పిస్తున్నట్లు మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ అన్నారు. రత్నాపూర్‌కు చెందిన పలువురు దళితులు కాంగ్రెస్‌ను వీడారు. ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ సమక్షంలో ఆదివారం బీఆర్ఎస్‌లో చేరారు. పుట్ట మధు వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ నుంచి బెజ్జల అనిల్, బెజ్జల రమేశ్, శంకర్, తిరుపతి, కొవ్వూరి నర్సయ్య,పుట్ట ఓదెలు, సారయ్య, కుక్క శివాజీ చేరారు. కార్యక్రమంలో సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు, ఎంపీటీసీ ధర్మల రాజ సంపత్, ఉప సర్పంచ్ దుబ్బాక సత్య రెడ్డి, బొంగురాల రవి, వేగో లపు మల్లయ్య గౌడ్, పార్టీ అధ్యక్షుడు బాద్రపు ప్రశాంత్, సందవేన కుమార్, పనగంటి ప్రశాంత్, బెజ్జాల సతీశ్, గడ్డం సదయ్య, బెజ్జల తిరుపతి పాల్గొన్నారు.

**సొంత గూటికి చీర్ల బాపురెడ్డి**

కాటారం, నవంబర్ 5: కాటారం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన చీర్ల బాపురెడ్డి సొంత గూటికి చేరారు. మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్, యువ నాయకుడు జక్కు రాకేష్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. నియోజక వర్గంలో బీఆర్ఎస్ పార్టీకి పెరుగుతున్న ఆదరణ చూసి ఈ నిర్ణయం తీసుకున్నట్లు బాపురెడ్డి తెలిపారు. పార్టీ గెలుపు కోసం పని చేస్తానని తెలి పారు. జక్కు శ్రావణ్, నాయకులు పాల్గొన్నారు.

మహాముత్తారం, నవంబర్ 5: మాదారం గ్రామానికి చెందిన పలువురు కొర్లకుంట సింగిల్‌విండో డైరెక్టర్ అల్లా ఉద్దీన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. మంథని మున్సి పల్ చైర్మన్ పుట్ట శైలజ వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

**భారీగా చేరికలు**

మల్హర్, నవంబర్ 5: మండలంలోని పెద్దతూండ్ల గ్రామా నికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తాళ్ల రాజేందర్, యూత్ కాంగ్రెస్ మండల నాయకుడు తాళ్ల రవీందర్‌తో పాటు 100 మంది బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి ఆధ్వర్యంలో గులాబీ పార్టీలో చేరారు. పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధు వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పెద్దతుండ్ల సర్పంచ్ విజయ నాగేశ్వరరావు, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు గోనె శ్రీనివాసరావు, యూత్ మండల అధ్యక్షుడు జాగరి హరీశ్, నాయకులు వాల యాదగిరి రావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు నారా రమేశ్, యూత్ నాయకులు అజ్మీరా బాలాజీ, యూత్ మండల ఉపాధ్య క్షుడు బండ రాజు, నాయకులు తొగరి శ్రీను, యూత్ అధ్య క్షులు రఘువరన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం సభను విజయవంతం చేయండి

- **బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్ రెడ్డి**



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

ముత్తారం, నవంబర్ 5 : మంథనిలో ఈనెల 7న నిర్వహించనున్న ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి కోరారు. మండల కేంద్రంలో ఆదివారం ఆయన మాట్లాడారు. మంథనిలో బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధు గెలుపే లక్ష్యంగా పెద్ద సంఖ్యలో ప్రజలు, బీఆర్ఎస్ నాయ కులు, కార్యకర్తలు, తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

**కాంగ్రెస్ ప్రలోభాలకు తలొగ్గం**

మండలంలోని బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రలోభాలకు తలొగ్గరని, మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్ గెలుపుకోసం సైనికుల్లా పని చేస్తారని ఎంపీపీ జక్కుల ముత్తయ్య, జడ్పీటీసీ చెల్కల స్వర్ణలత అశోక్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని వెంకటలక్ష్మి గార్డెన్స్‌లో ఆదివారం వారు మాట్లాడారు. కమాన్‌పూర్ ఎంపీపీ రాచకొండ లక్ష్మి, ఆమె భర్త రవీందర్‌ను కాంగ్రెస్ నాయకులు డబ్బులతో మభ్యపెట్టి పార్టీ మార్చాలనే పద్ధతిని మార్చుకోవాలని హితవు పలికారు. మండలం లో పార్టీమారే ముఖ్యనాయకులు లేకపోవడంతో పార్టీలు మారుతు న్నట్లు అసత్య ఆరోపణలు చేస్తున్నారని, వారికి రాబోయే ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతపెద్ది కిషన్ రెడ్డి, వైస్ ఎంపీపీ సుదాడి రవీందర్ రావు, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు పప్పు స్వరూప, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు నూనె కుమార్, సర్పంచ్‌లు నెత్తెట్ల మహేందర్, మేడగోని సతీశ్, యూత్ విభాగం మండల అధ్యక్షుడు రాగుల సతీష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రామగల్ల మధుకర్, ఏఎంసీ డైరెక్టర్లు బేద సంపత్, పప్పు చంద్రమౌళి, ఏఎంసీ మాజీ చైర్మన్ నాంసాని సమ్మయ్య, రైతుబంధు గ్రామశాఖ అధ్యక్షుడు ఎర్రబెల్లి పాపారావు, నాయకులు రాజు, లెనిన్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# కనిపించే అభివృద్ధిపై ఆలోచన చేయాలి

- **మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ**



రామగిరి : సెంటినరీకాలనీలో ప్రచారం చేస్తున్న మంథని మున్సిపల్ చైర్ పర్సన్ శైలజ


రామగిరి, నవంబర్ 5 : కంటి ముందు కన్పించే అభివృద్ధిపై ఆలోచన చేయాలని మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ అన్నారు. మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ తరపున సెంటనరీకాలనీ, పన్నూర్‌లో ఆదివారం ఎన్నికల ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి పుట్ట మధును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యేగా నాలుగేండ్లలో మంథని నియోజక వర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. జడ్పీ చైర్మన్‌గా నిరంతరం మంథని ప్రాంత ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వాలని కోరా రు. బేగంపేటలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శేంకేసి రవీందర్, ఆర్‌బీకేఎస్ మండల అధ్యక్షుడు మ్యాదరవేన కుమార్ యాదవ్, బీఆర్ఎస్ సీని యర్ నాయకుడు పీవీ రావు ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. కార్యక్రమంలో నాయకులు బుర్ర శంకర్ గౌడ్, రాచకొండ లక్ష్మణ్, మారగోని కుమారస్వామి, మంథెన చంటి, లక్కార్తి మల్ల య్య, ఉదారి సదానందం, బేతి కనుకయ్య, మహేందర్, కోండ్ర సంజీవ్ గౌడ్, రంగం మధు, రుద్రవేన మల్లేశ్, దామెర శ్రీనివాస్, బూర్గు రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**జోరుగా ప్రచారం**


ముత్తారం, నవంబర్ 5: ఓడేడ్‌లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్ రెడ్డి, ఖమ్మం పల్లిలో ఎంపీపీ జక్కుల ముత్తయ్య, హరిపురంలో జడ్పీటీసీ చెల్కల స్వర్ణలత అశోక్, మైదంబండలో సింగిల్‌విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, ముత్తా రంలో వైస్ ఎంపీపీ సుదాడి రవీందర్ రావు, కేశ న్‌పల్లి, పారుపల్లిలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు నూనె కుమార్, లక్కారంలో ఆర్‌బీఎస్ మండల అధ్యక్షుడు అత్తె చంద్రమౌళి పుట్ట మధు కర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాని ప్రచారం చేశారు. కార్యక్రమంలో మహిళా విభాగం మండల అధ్యక్షురాలు పప్పు స్వరూప, సర్పం చ్‌లు వేల్పూరి సంపత్ రావు, ఎర్రం శారద సదా నందం, ఎంపీటీసీలు అల్లం తిరుపతి, బియ్యాని శ్యామల సదానందం, ఏఎంసీ డైరెక్టర్లు పప్పు చంద్రమౌళి, ఇల్లందుల అశోక్, బేద సంపత్, బిసి సెల్ మండల అధ్యక్షుడు చల్ల సమ్మయ్య, యూత్ మండల అధ్యక్షుడు రాగుల సతీశ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రామగల్ల మధుకర్, ఉప సర్పంచ్‌లు దేవునూరి భానుకుమార్, సతీశ్, తాత బాలు స్వప్న, గ్రామశాఖ అధ్యక్షులు నెరెడ్ల రమేశ్, అలువోజు రవిందర్, గాజుల శ్రీనివాస్, దినేశ్, సీనియర్ నాయకులు శేరు స్వామి, ఎర్రవెల్లి పాప రావు, మల్యాల శంకర్, దాసరి రవి, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**పుట్ట మధును గెలిపించండి..!**

కమాన్‌పూర్, నవంబర్ 5 : కమాన్‌పూర్, జూలపల్లి, పెంచికల్ పేట్, గొల్లపల్లి, గ్రామాల్లో బీ. ఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ రాచకొండ లక్ష్మి రవి, బీ ఆర్ఎస్ మండల అధ్యక్షుడు పిన్‌రెడ్డి కిషన్ రెడ్డి, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు పొన్నం రాజేశ్వరి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు బోనాల వెంకటస్వామి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు ఎండీ ఇంతియాజ్, సర్పంచ్‌లు నీలం సరిత, కొండ వెంకటేశ్, నాయకులు బొజ్జ రాజ సాగర్, జాబు సతీశ్, పోలుదాసరి సాయికుమార్, బొమ్మగాని అనిల్ గౌడ్, ఎలబోయిన రామ్మూర్తి, చిగురు భూమయ్య, ఎద్దు రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



కమాన్‌పూర్ : మ్యానిఫెస్టో కరపత్రాలు అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



ముత్తారం: ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



రామగిరి : బేగంపేటలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నేతలు